యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★
RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
ఎడిటర్ : వై.కనకరాజు
PUBLISHED FROM VISAKHAPATNAM
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
₹ : 5
సంపుటి : 12 సంచిక : 1 2017 ఆగస్టు 16-31 పేజీలు : 8
Website christavanaadu.weebly.com
christavanaadu@gmail.com christavanadu@gmail.com christavanaadu1@yahoo.co.in facebook: christavanaadu
Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 Br Y L Ravi Raju : 9985656511 Br Y Dhana Raju : 9866113513


**Living Word Theological College**
*Admissions are in progress*
Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex, S.D. Road, Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota

సత్యవాక్య పోరాటంలో...

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. **12** వ, సంవత్సరం.



## యేసుక్రీస్తు

**యేసుక్రీస్తు** – ప్రపంచంలో అత్యధికులచే ఆరాధించబడుతున్న పేరు. అలాగే అనేకులకు వివాదాస్పదంగా కనబడుతున్న లేక వినబడుతున్న పేరు. మరనేకులకు ప్రవక్తగా పరిచయం కాబడిన పేరూ అదే! 2లో



ఒకరు దేనివల్ల చిరస్థాయి పేరు పొందగలరంటే మరి దేనివల్లో కాదు... కేవలం మాట చేతే

- చాగంటి కోటేశ్వరరావు



ఆధ్యాత్మిక సామ్రాజ్యవాదులు సామ్యవాదాన్ని మరచి సమస్యలు సృష్టిస్తున్నారు.

- రెవ.డా.నిరీక్షణ కె. కంచర్ల
హైద్రాబాద్



శత్రువు స్నేహితుడిలా మారడానికి ఎన్ని ఛాన్సులైనా ఇవ్వొచ్చు. కాని, స్నేహితుడు శత్రువుగా మారడానికి ఒక్క ఛాన్స్ కూడా ఇవ్వకూడదు.

బెల్లకొండ శ్రీనివాస్
'స్పీడున్నోడు' చిత్రంలో

**ANDHRA BAPTIST CHURCH**
RUDHRA VARI VEEDHI, VISAKHAPATNAM - 1



సంఘ చైర్మన్ మరియు మాకత్యంత ప్రియులు
**రెవ.డా.బిషప్ కె.సుందర్ సింగ్**
**శ్రీమతి అశోక సింగ్ దంపతులు**
**యూకె, జర్మని దేశాల్లో**
పర్యటనను విజయవంతంగా ముగించుకొని
స్వదేశానికి తిరిగి వస్తున్న శుభసందర్భాన వారికి ఇవియే మా హార్థిక
**శుభాకాంక్షలు**



విదేశాల్లో మనుమరాలితో బిషప్ దంపతులు



Rev.Dr.K.David Victor, *Sr.Pastor*



Sri R.Eswara Rao *Vice-Chairman*



Sri S.Vijaya Babu *Secretary*



Sri P.S.Ebenezer *Treasurer*



Sri B.V.Manohar *Jt.Secretary*



Sri G.Pradeep *Jt.Treaserer*



Sri G.Sam Sundar *Building Committee Convener*



Sri P.Mahesh *Evangelism Convener*



Mrs K.Usha Anand *Sunday School Supdt.*

- చర్చ్ ఎగ్జిక్యూటివ్ & మెంబర్స్ విశాఖపట్నం
0891- 2526347


2 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-31 ఆగస్టు 2017

## ఎట్టకేలకు డిబేట్ జరిగేందుకు ఒప్పుకున్న ఓఫీర్!



తాను రాసిన హైందవ క్రైస్తవ పుస్తకంపై అనేక వివాదాలు చుట్టుముట్టిన నేపథ్యంలో, ఆ పుస్తకంలో తాను రాసినవి సరైనవేనని నిరూపించడానికి ఓఫీర్ పూనుకొన్నారని తెలిసింది. హిందూ ధర్మాచార్య ప్రతిష్ఠాన్ సభ్యుల్లో ఒకరైన పాతూరి రాధాకృష్ణారావు అందుకు ఓ కారణమైతే.. 'క్రైస్తవనాడు' వరుసగా ప్రచురించబడిన అందుకు సంబంధించిన కథనాలు మరో కారణంగా భావిస్తున్నారనేకులు. ఇరుపక్షాలూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకున్నమీదట ఈ సెప్టెంబర్ నెల 20వ, తేదీన డిబేట్ చేసేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఇక ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!

**(మొదటిపేజీ తరువాయి)** మాబోటి అనేకులకు ఆ పేరు కలిగిన వ్యక్తి దేవుని కుమారుడని, దేవుని వాక్యమని తెలియజేయబడింది. అలాగే ఆయన మరెన్నో ప్రత్యేకతలు కలిగిన వారని, దేవుడు లోకాన జన్మిస్తే తనలానే ఉంటాడని ఆయన భువిపై నడయాడినప్పుడు తనలోనే దేవున్ని చూపిన వ్యక్తని పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. తద్వారా ఆయన దేవుడని తెలియబడింది. అదే ఎందరో సువార్తికుల ద్వారా మరనేకులకు తెలియబడుతోంది. భువిపై యేసు పుట్టక ముందునుంచీ దేవుడేర్పరచుకున్న జనాంగానికి ఆయన గురించి ఆ యా ప్రవక్తలచే తెలపబడుతూనే ఉంది. అయినా వారిలో ఎందరో దాన్ని గ్రహింపలేకపోయారని పరిశుద్ధ గ్రంథములో చదువగలం. అలాగే ఆయన మరణం.. తదనంతరం తిరిగి లేచుటను గురించీ ముందే చెప్పబడినట్లు చదువగలం. అలా ఓ వ్యక్తి పుట్టకముందు, మరణం తర్వాతా జరిగే సంభవాలను గురించి రాయబడి గ్రంథస్తం చేయబడ్డం ఆశ్చర్యం. దానికి సాక్ష్యం పరిశుద్ధ గ్రంథం. ఇది ఆయనను ప్రకటిస్తున్న వారి బోధల్లోని సారాంశం.



యేసుక్రీస్తు

యేసుక్రీస్తుని గురించి ప్రకటన ఎంతగా జరుగుతుందో అందుకు తగ్గట్లే ఆయనకు వ్యతిరేకంగా కూడా అనేక చోట్ల ప్రకటన జరుగుతోందన్నది కనబడే, వినబడే నిజం. దేవుని మాటల్లోగల సారాంశాన్ని ఎరిగి గ్రహించిన వారికి వ్యతిరేకంగా జరిగే ప్రకటనలు అంత ఎన్నదగినవిగా అనిపించవు. అందుక్కారణం - వ్యతిరేక ప్రకటనల్లోగల డొల్లతనమేనని చెప్పక తప్పదు.

యేసుక్రీస్తు - ఈ పేరు వివాదం కాకపోతే బాధపడాలేగాని వివాదమైతే కించిత్ కూడా బాధపడాల్సిన అవసరం లేదన్నది దేవుని వాక్యంలోపట్టున్నవారి వాదన. అందుకు రుజువు ఆనాడే చెప్పబడి, పరిశుద్ధ గ్రంథంలో లిఖితంకాబడిన ఈ వాక్యమే అంటున్నారు.

**..దీవించి - ఇదిగో అనేక హృదయాలోచనలు బయలుపడునట్లు, ఇశ్రాయేలీయులలో అనేకులు పడుటకును తిరిగిలేచుటకును 'వివాదాస్పదమైన' గురుతుగా ఈయన నియమింపబడియున్నాడు ★**

యేసు రోజుల పసివానిగానే ఉన్నప్పుడు చూచిన ఓ భక్తుడైన సుమయోను ద్వారా దేవుడు పలికించిన దీవెన వచనాన్నే పైన మీరు చదివారు. అవును, నాడు నేడే కాదు.. కడవరకూ యేసు వివాదాస్పదులేనని ఖండితంగా చెబుతోందా వాక్యం. అయితే వివాదానికి కారణమైన ఇతరులమాటలు, రాతల్లో గల వాటిని పరిశుద్ధ గ్రంథంలో పరిశీలించి చదివి గ్రహిస్తే వాటి ద్వారానూ దేవుని వాక్యపు లోతులు మరెన్నో మనము ఎరుగగలం. తద్వారా ఆ యా వివాదాస్పదమైన వాటిని ఖండించగలం.. ఒప్పించగలం. ఇది దేవుని ఏర్పాటు. అందుకు రుజువుగానే అటువంటి సంగతులెన్నో యేసు జన్మించినప్పటి నుంచి రాయబడిన సువార్తలు, పత్రికల్లో మనకు కనబడుతున్నాయి.

యేసుక్రీస్తుని ఒప్పని వారు ఎన్నో విధాల ఆయన్ని చిక్కుపరచాలని చూసారు.. పరచలేకపోయారు. తద్వారా దేవుడు ఓ మనిషిలా జీవిస్తే ఎలా ఉంటారో అలా యేసు జీవించారన్న సాక్ష్యం పొందారు. ఆ మాదిరినే శిష్యులకు ఆయన చూపారు.. వారూ దాన్నే అనుసరించారు.. ఆనాడున్న అనేకులకు తమ జీవన విధానంలో చూపారు. అందుకు సాక్ష్యంగానే ఆ కాలంలోనే జరిగిన అనేక సంభవాలను పరిశుద్ధ గ్రంథం తనలో ఇముడ్చుకుంది.. లోకాన యేసుకి సాక్ష్యమిస్తోంది. ఓ ఆధ్యాత్మిక నాయకుడు ఎట్లుండాలోనన్నది లోకానికి ప్రస్ఫుటపరచింది యేసు జీవన విధానం అనుట నిర్వివాదం. అందుక్కారణం - ఆయన భువిపై దేవుని కొరకు జీవించారు.. దేవునిలా జీవించారు. తనకోసం స్థలాలు, పొలాలు, ఆస్తులు కూర్చుకోలేదు. ఆయన శిష్యులూ అలానే జీవించారు. 'భువిలో తలవాల్చుటకు తనకు చోటు లేదని చెప్పుకున్న ఒకే ఒక వ్యక్తి యేసు. క్రైస్తవులకు ఆయనే దేవుని శక్తి' ఇదో క్రైస్తవ నినాదం. తన వారిని ఒకలా, పరాయి వారిని ఒకలా చూడని వ్యక్తి యేసు. అందుకు రుజువు - తన తల్లినీ అన్నదమ్ములను గురించి యేసు పలికిన మాటలే! ఆ మాటల సారాంశం - దేవుని మాటలు వింటూ అందుకనుగుణంగా జీవించే వారే తన వారని, మరెవరూ కాదని నిష్కర్షగా ప్రకటించారు యేసు. అటువంటి యేసుక్రీస్తుని మాదిరిగా తీసుకొని లోకాన జీవనం సాగిస్తున్న మా బతుకెంత ధన్యమోగదాయని క్రైస్తవులైన వారందరూ ఆయన్ను స్తుతిస్తుంటారు. తద్వారా దేవునికి స్తోత్రము చెల్లిస్తుంటారు.

**'వివాదాస్పదుడైన యేసుక్రీస్తు'**
అన్న ఆర్టికల్ సెప్టెంబర్లో పాఠకులకు అందించేందుకు ప్రయత్నిస్తాం. వీటిపై మీ అభిప్రాయాలను వీలైతే తెలపాలని కోరుతున్నాం.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవులకు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

## పరలోకపు సూపర్ మార్కెట్



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

ఒక భక్తుడు కన్న కల ఇది. రోడ్డు మీద నడిచి వెళ్తుండగా 'పరలోకపు సూపర్ మార్కెట్' అన్న బోర్డుతో ఒక షాపింగ్‌మాల్ కనిపించింది. లోపలికి వెళ్ళబోతే ద్వారాలు వాటంతటవే తెరుచుకున్నాయి. ఒక దేవదూత సాదరంగా అతన్ని లోనికి ఆహ్వానించింది. 'రక్షణ' అని రాసి ఉన్న ఒక ట్రాలీని చేతికిచ్చి 'మీ విశ్వాస జీవితానికి అవసరమయినవన్నీ ఇక్కడ దొరుకుతాయి, ఏది కావాలంటే అది, ఎంత కావాలంటే అంత తీసుకోండి. కావాలనుకుంటే మళ్ళీ మళ్ళీ రావచ్చు' అని చెప్పింది. నాకు 'పరిశుద్ధాత్మ' కావాలి. అదెక్కడుంది? అని ఆయన ప్రశ్నించగా, 'రక్షణ' ట్రాలీతో పాటే అది మీకిచ్చాం చూసుకోండి అని చెప్పింది.

ఆయన ఆ షాపంతా తిరిగి చూసాడు. ఒకచోట 'సహనం' అనే ప్యాకెట్లు కనిపిస్తే అవి కొన్ని తీసుకున్నాడు. 'క్షమాపణ', 'విశ్వాసులతో సహవాసం', 'ప్రేమ', 'దయ', 'మంచితనం', 'సాత్వికత్వం', 'మృదుభాషణ' 'సంతృప్తి', 'వివేచన', 'జ్ఞానం' అనే ప్యాకెట్లు కూడా సరిపడా తీసుకున్నాడు ఒక మూలన 'ఆనందం' బస్తాలుగా పేర్చి పెట్టారు. అన్నీ తీసేసుకుందాం అనుకున్నాడు. కానీ మళ్ళీ రావచ్చునన్నారు గనుక ఒక బస్తా మాత్రమే తీసుకున్నాడు. ప్రక్కనే ఉన్న 'విశ్వాసం' బస్తా ఒకటి, 'పాటలు', 'స్తుతులు', 'కృతజ్ఞత', 'ప్రార్థన', 'నిరీక్షణ' అన్న ప్యాకెట్లు కూడా సరిపడా తీసుకున్నాడు. ట్రాలీ దాదాపుగా నిండిపోయింది. వాటిని తీసుకొని కౌంటరు వద్దకు వెళ్లి 'నేనెంత బిల్లు చెల్లించాలి?' అని అక్కడున్న దేవదూతను అడిగాడు. 'వీటన్నింటి ఖరీదును యేసుప్రభువు సిలువలో తన ప్రాణం రూపంలో ఎప్పుడో చెల్లించారు. అవన్నీ ఉచితంగా తీసుకెళ్ళండి. అయితే ఒక షరతు, మీరు ఎక్కడికెళ్ళినా వీటిని వెంట తీసుకువెళ్ళి అందరికీ పంచిపెట్టాలి'. అని అక్కడి దూత జవాబిచ్చింది. ఇంత మంచి సరుకులున్న సూపర్ మార్కెట్ సంగతి తనకు ఇంత కాలంగా తెలియకపోవటం, ఇంత మంచి మార్కెట్లో కష్టమర్లు కూడా పెద్దగా లేకపోవటం పట్ల ఆశ్చర్యపోతూ ఆయన బయటకు వచ్చాడు. తలెత్తి చూస్తే రోడ్డుకవతలవైపు 'లూసీఫర్ సూపర్ మార్కెట్' జనంతో కిటకిటలాడుతోంది. అదేమిటో చూద్దామని అక్కడికి వెళ్ళాడు.

ఒక సైతాను దూత ఆయన్ను గబుక్కున లోపలికి లాగేసింది. లోపలంతా భరించలేని దుర్గంధం. అక్కడా బోలెడు సరుకులున్నాయి. 'అబద్ధాలు', 'ద్వేషం', 'పగ', 'మద్యపానం', 'కోపం', 'అసూయ', 'కపటం', 'కొట్లాటలు', 'స్వార్థం', 'లోభత్వం' లాంటి ప్యాకెట్లను జనం ఎగబడి కొంటున్నారు. ఒక మూలన 'వ్యభిచారం', 'దేవునిపై తిరుగుబాటు', 'హింస' ప్యాకెట్లు అమ్ముతున్నారు. ఒక సైతాను దూత 'కెన్ ఐ హెల్ప్ యూ' అనడిగింది. నేను విశ్వాసిని, ఇవన్నీ నాకెందుకు? అని అడిగితే 'మరి వాళ్లంతా ఎవరనుకున్నావ్? నీలాంటి వాళ్ళకోసమే ఇవన్నీ' అని వ్యంగ్యంగా జవాబిచ్చి ఆయన్ను ఒక గదిలోకి లాక్కువెళ్ళింది. అక్కడ 'వ్యభిచారం', 'మోసం', 'దౌర్జన్యం' అనే ప్యాకెట్లు ఉన్నాయి. సంఘంలో న్యాయం కోసం పోరాడేవారిని అణచివేసి, సంఘం నుంచి వెలివేయడానికి అవి అక్కరకు వస్తాయని చెప్పింది. అతనికి 'వేషధారణ' అని రాసి ఉన్న టానిక్కును కూడా ఇచ్చింది. గురువులుగా ఉంటూ, సద్బోధకులుగా చలామణి కావడానికి అది బాగా అక్కరకొస్తుందని చెప్పింది.

అదంతా చూసి ఆయన భయపడి బయటికి పరుగెత్తి కారులో కూర్చొని తన బైబిల్ తెరిచాడు. 'ఏలయనగా పాపము వలన వచ్చు జీతం మరణం. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసు నందు నిత్యజీవం' అని దాంట్లో రాసి ఉన్న వాక్యం ఆయన్ను ఆదరించింది (రోమా 6:23).

## చిత్రాంజన్ ఇకలేరు!



గాజువాక, విశాఖపట్నం : ప్రభువునందు నిద్రించిన చిత్రాంజన్ విశాఖలో సేవ చేస్తున్న రెవ.డా.శ్రీమతి విజయ చిత్రాంజన్ భర్తగా అనేకులకు పరిచయస్తులే. ఆయన గత కొన్నేండ్లగా అనారోగ్యంతో బాధపడుతున్నా.. వాక్యం ప్రకటించుటకు ఎంతో ఉత్సాహంగా వెళ్తుండేవారు. స్థానిక సంఘంలోను, స్నేహితులతోను ప్రభువును గురించి తెలుపుతుండేవారు. అందుకు అవసరమైన వాక్యాలను స్వదస్తూరితో రంగుల్లో వ్రాస్తూ.. వాటిని జెరాక్స్ కాపీలు చేయించి పంచుతుండేవారు. ప్రభుసేవ ఎనలేనిదని ఎప్పుడూ చెబుతుండేవారు.

గతేడాది ఆయన రాసిన వాటిని జెరాక్స్‌లు తీసి మరునాడు తెమ్మని మాకు చెప్పారు. కాని, వాటికి ఆయన ఆరోజే డబ్బులిచ్చేసారు. అందుక్కారణం - అవసరానికి తగిన సొమ్ము ఇచ్చి ఇతరులచే సేవ చేయించుకోవాలని ఆయన చెబుతుండేవారు. దాన్నే నాడాయన పాటించారు.

శరీర సంబంధంగా ఎన్ని రకాల బాధలను ఎదుర్కొంటున్నా.. ఆయన ఎల్లప్పుడూ చిరునవ్వుతో కనబడేవారు. గతేడాది జూలై నెల్లో ఆయన్ని కలిసినప్పుడు మాకెందుకో ఫోటో తీయాలనిపించింది.. తీసాం. వారు రాసిన ఆర్టికల్ ప్రచురించేటప్పుడు వేస్తాం అన్నాం. ఆయన ఫోటో వద్దనేవారు. కాని, ఆయన్ని ఒప్పించాం. ఆ సందర్భాన తీసిన ఫోటోనే ఇక్కడిచ్చాం. ఫొటో తీసిన సంవత్సరం తరువాత అదే జూలై నెల్లోనే ఆయన మరణించడం యాదృచ్ఛికం. ఆయన చనిపోయిన, కూటమి జరిగించిన రోజులు మాకు తెలియలేదు. అందుకే వాటిని ఇవ్వలేకపోయాం. మాకు కాస్త ఆలస్యంగా ఆ సంగతులు తెలిసాయి.

రెవ.డా.శ్రీమతి విజయ చిత్రాంజన్ సేవలకు వెన్నుదన్నుగానున్న వారి భర్త చిత్రాంజన్ లేనిలోటు పూడ్చలేనిది. ఇకపైనా వారి సేవలు బలంగా జరగాలన్నది విశ్వాసుల కోరిక.. ప్రార్థన!

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

## దేవుడే తోడు.. చరస్థిరాస్తులు కాదు!

'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పట్నుంచీ ఇటు విశ్వాసుల్లోను, అటు సేవకుల్లోను, తుదకు ఇతరుల్లోను ఎన్నో చర్చలకు తెరతీసింది. అందెన్నో కష్టనష్టాలు చూసింది. వ్యయ ప్రయాసలకోర్చింది. అప్పట్నుంచీ ఇప్పటి వరకూ అదే పంథా! అది వీడనిది. కడవరకూ సాగాల్సినది. అందుక్కారణం - అది ప్రభువు ఏర్పరచి, ఈ లోకాన తనవారికోసం మాదిరిగా ఉంచిపోయినదన్నది వాక్యాసక్తిపరుల వివరణ. అదే పంథాలో సాగాలనే సేవకుల్నీ, విశ్వాసుల్నీ కోరుతుంటాం. అలా సాగేటప్పుడు ఏర్పడే అవరోధాల్ని సునాయాసంగా అధిగమించేట్లు చేయుట దేవునికి తగును. క్రీ.శ.2006లో మొదలైన 'క్రైస్తవనాడు' పయణం పదకొండేండ్లు అప్రతిహతంగా కొనసాగింది.. సాగుతుంది.. సాగుతూనే ఉంటుంది. అలా ఇప్పటికి పదకొండేండ్లు దాటి పన్నెండోయేట ప్రవేశించింది. అందుకు 'దేవుడే తోడు' మాకు. సత్యవాక్య నిరూపణకోసం మేం ఎంతకైనా తెగిస్తాం. ఎవ్వరినైనా విభేదిస్తాం. అందు తనమన తేడాలుండవు. 'పరిచర్య దేవునిది.. ఫలితమూ ఆయనదే' అన్న నినాదాన్ని ఎలుగెత్తి చాటుతుంటాం. దాన్ని తోసిరాజని కొందరు మోసగాళ్లు పరిచర్య దేవునిదంటూ చెబుతున్నారేగాని ఫలితం మాత్రం 'మాది' అంటూ ఎకరాలకు ఎకరాలు స్థలాలు కొంటున్నారు. అవన్నీ ప్రస్తుతానికి నిరుపయోగంగానే కనబడుతుంటాయి. అవన్నీ వారికి ఆస్తులేగాని వాటివల్ల క్రీస్తుకే ఉపయోగం ఉండదు. ఇటువంటి మోసగాళ్ళకుమల్లే ఆనాడున్న యేసు శిష్యులు ఆలోచిస్తే వారికి ఇవ్వబడిన సొమ్ములతో ఇశ్రాయేలు దేశంలో ఎంత భాగాన్ని కొనేసి 'తమ పేర్లతోగాని, కుటుంబీకుల పేర్లతోగాని' రిజిష్టర్ చేసుకొని ఉండేవారో! కాని, వారలా చేయలేదు. అందుక్కారణం - వారు యేసుకి శిష్యులు. 'భూమి యెహోవాది' అన్న వాక్య భావాన్ని తమ నరనరాన జీర్ణించుకొని జీవించినవారు. అందుకే కొనలేదు. సేవ ముసుగులో మరి ఈనాడున్న అనేక సేవకుల పరిస్థితో? మీరూ ఆలోచించాలి! పరిచర్యలో ఎవరికైనా 'దేవుడే తోడు' ఉండాలి, భరోసానివ్వాలేగాని ఆస్తులు, స్థలాలు, పొలాలు కాకూడదు. 'దేవుడు తోడున్న' వారి జీవితాలు ఇహానికి సంబంధించిన వాటిని కూర్చుకొనేందుకు వెంపర్లాడవు. వాటిని కూర్చుకొనేందుకు నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా అందర్నీ అడుక్కోరు దేవుడు తోడున్నవారు. దేవుడు తోడున్నవారికి ఈ లోకాన ఏవి సమకూడినా అవి దేవుని పరిచర్యకు పనికొచ్చేవిగానే ఉంటాయి. అంతేగాని లోకాన వారికి, వారి కుటుంబీకులకు ఆస్తులుగా మాత్రం మారవు అని చెబుతున్న దేవుని వాక్య ప్రేమికుల మాటలు నేడు ప్రవాహంలా క్రైస్తవులకు చేరుతున్నాయి. వాటిలోగల నిజాయితీని ఆలోచించముంటున్నా అంతే!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



### ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచియున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు ★

కోటానుకోట్ల నక్షత్రాలున్న ఈ విశాల విశ్వంలో మన భూమిలాంటి గ్రహం మరెక్కడైనా ఉందా? ఉంటే దాని మీద కూడా మనలాంటి జీవులెవరైనా ఉన్నారా? ఇంతవరకు ఈ ప్రశ్నలకు సరైన జవాబు ఎవరి దగ్గరా లేదు. అలా అని ఏదైనా గ్రహం కనిపిస్తే గబుక్కుని వెళ్లి చూసొచ్చేయడం, మన పొరుగింటికి వెళ్లినంత సులభంకాదు. ఎందుకంటే అంతరిక్షంలో నక్షత్రాల మధ్య, గ్రహాల మధ్య అంతులేని దూరాలు ఉంటాయి. మన సూర్య కుటుంబంలో మన పొరుగున ఉన్న గ్రహాల దగ్గరకి కూడా మనం ఇంతవరకూ వెళ్ళలేకపోవడానికి కారణం అదే. అలా అని వెతకడం మానలేం కాదా. అందుకనే అంతరిక్ష పరిశోధకులు ఓ సరికొత్త పరికరాన్ని అంతరిక్షంలోకి పంపారు. దాని పేరు 'కెప్లర్'.

ఒక విధంగా చెప్పాలంటే ఇది అంతరిక్షంలోకి తొంగి చూసే కన్నులాంటిది. ఇందులో ఓ పెద్ద టెలిస్కోపు ఉంటుంది. ఇంకా కంప్యూటర్లు, డిజిటల్ కెమేరా, సూర్యకిరణాలతో పనిచేసే బ్యాటరీల లాంటి పరికరాలు ఉంటాయి. మన భూమి వెనగ్గా ఉంటూ ఇది కూడా సూర్యుని చుట్టూరా తిరుగుతూ ఉంటుంది. అలా తిరుగుతూనే సుదూరంగా ఉంటే నక్షత్రాలను చూస్తూ, వాటి చుట్టూ ఏమైనా గ్రహాలు తిరుగుతున్నాయా అనే విషయాన్ని పసిగడుతుంది. మరి అంత దూరంలో ఉంటే నక్షత్రాలే చిన్న చుక్కలా కనిపిస్తాయి కదా. వాటి చుట్టూ తిరిగే గ్రహాలను మాత్రం ఇదెలా చూస్తుందనే సందేహం వచ్చిందా? ఎలాగంటే ఏదైనా గ్రహం ఓ నక్షత్రం చుట్టూ తిరుగుతున్నప్పుడు ఆ నక్షత్రం నుంచి వచ్చే కాంతిలో కొంచెం తగ్గుదల కనిపిస్తుంది. ఆ మార్పుల్ని బట్టి ఏ నక్షత్రాల చుట్టూ గ్రహాలు తిరుగుతున్నాయో కనిపెడుతుందన్నమాట. అలా ఇది ప్రతి అరగంటకీ లక్ష నక్షత్రాలని నిరంతరం గమనిస్తూ, ఆ సమాచారాన్ని నమోదు చేస్తూ, భూమిపై ఉండే శాస్త్రవేత్తలకు సమాచారాన్ని పంపుతూ మూడున్నరేళ్ళపాటు తిరుగుతూ ఉంటుంది. మీ డిజిటల్ కెమెమా ఉందా? దాని మీద 8 ఎంపీ అనో, 10 ఎంపీ అనో రాసుంటుంది కదా. అది మెగా పిక్సెల్స్‌లో చెప్పే దాని సామర్థ్యం అన్నమాట. దాంతో పోలిస్తే కెప్లర్‌లో ఉండే పెద్ద డిజిటల్ కెమేరా సామర్థ్యం ఎంతో తెలుసా? 98 మిలియన్ పిక్సెల్స్ సామర్థ్యం! ఈ కెప్లర్ కన్ను ఎంత సునిశితమైందో తెలుసా? భూమ్మీద ఓ చిన్న పట్టణంలో ఓ ఇంటి గేటు మీద లైటును ఆర్పేసినా ఇది పసిగట్టగలరు. ఇలాంటి కన్నుతో అది ఏదైనా గ్రహం ఉనికిని కనిపెట్టగానే వెంటనే మనం దాని మీదకి రాకెట్ వేసుకుని వెళ్ళి చూసి రావచ్చేమో అనుకోకండి. అది సాధ్యం కాదు. ఎందుకంటే మనకి అతి దగ్గరగా ఉండే నక్షత్రమే నాలుగు కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. అంటే కాంతి వేగంతో (సెకనుకు 3,00,000 కిలో మీటర్లు) వెళ్ళినా నాలుగేళ్ళు పడుతుందని అర్థం. ఆ లెక్కన ఇప్పటి వరకూ మనం సాధించిన వేగాలతో అక్కడికి వెళ్ళడానికి వేలాది ఏళ్ళు పడుతుంది. మరైతే అలాంటి గ్రహం ఉనికి తెలిస్తే ఏం చేస్తారు? దాని నుంచి వచ్చే కాంతిని విశ్లేషించడం ద్వారా శాస్త్రవేత్తలు అది మన భూమిలాంటి గ్రహమేనా? దాని మీద జీవం ఉంగే అవకాశం ఉందా? అనే అంశాలను పరిశోధిస్తారు. నిజానికి ఇప్పటికే మన సౌరకుటుంబం వెలుపల ఎక్కడెక్కడో నక్షత్రాల చుట్టూ తిరుగుతూ ఉంగే గ్రహాల ఉనికి మనకి తెలుసు. ఇలాంటి గ్రహాలను 'ఎక్సో ప్లానెట్స్' అంటారు. ఇలాంటివి ఇంతవరకూ 342 ఉన్నాయని కనిపెట్టారు. కానీ వీటిలో దేనిలోనూ మన భూమి మీద ఉండేలాంటి వాతావరణం ఉన్న ఆనవాళ్ళు లేవు. ఇప్పుడు కెప్లర్ అత్యాధునికమైన పరికరం కాబట్టి అది లక్షలాది నక్షత్రాలను చూస్తుంది. కాబట్టి మరిన్ని ఎక్సోప్లానెట్లను కనుగొనే అవకాశం ఉందని చెబుతున్నారు. బహుశా కొన్నేళ్లలోనే అచ్చం మన భూమిలాంటి వాతావరణం ఉండే మరో గ్రహం ఎక్కడైనా ఉందేమోనన్న ఆనవాలు చిక్కవచ్చు ! అందుకే మరి, కెప్లర్ కన్ను మీద ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కలుగుతోంది. మానవ విజ్ఞానం ఆశ్చర్యంగొలుపుతోంది కదా! దీన్ని గూర్చి బైబిలు ఏమంటుందో క్రింది వాక్యంలో చదివితే బైబిల్ ఇంత గొప్పదా అని ఆశ్చర్యం కలుగక మానదు.

**ఇవి (విశ్వంలోనున్న నక్షత్రగ్రహ సముదాయాలు) ఆయన కార్యములలో స్వల్పములు. ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన గుసగుస శబ్ధముపాటిదే కదా. ★**

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

6 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 16-31 ఆగస్టు 2017



## సంఘస్తులను 'పాపికొండలు' తీసుకెళ్తున్న పాస్టర్ శివ!

ఈ సెప్టెంబర్ నెల 25,26,27 తేదీల్లో తూ.గో.జిల్లాలోనున్న పాపికొండలుకి విహారయాత్రకు తమ సంఘస్తులందరినీ తీసుకెళ్తున్నారు పాస్టర్ శివశంకర్ లాజరస్! అన్ని ఖర్చులూ తానే భరిస్తూ సంఘాన్ని ఆయన్ని ప్రేమించే విధానం నేడనేకమంది సేవకులకు ఓ మాదిరంటున్నారు ఇది విన్నవారు. పూర్తి విశేషాలు.. పాస్టర్ శివను గురించి మరిన్ని సంగతులు రాబోవు 'క్రైస్తవనాడు'లో పాఠకులు చదువగలరు.


## ప్రకటన గ్రంథ పాఠాలు!

ఐపిసి చర్చ్, విశాఖ : విశాఖ దువ్వాడ ప్రాంతంలో సేవచేస్తున్న బ్రదర్ జి.కిరణ్ ప్రకటన గ్రంథంలో వ్రాయబడిన సంఘాలను గురించి ఉదయం నుంచి సాయంత్రం వరకు వివరించారు. స్థానిక పెంతెకోస్తు చర్చి అందుకు వేదికైంది. సంఘాధ్యక్షులు రెవ.జార్జిబిడి ఏర్పాట్లను పర్యవేక్షించడమేగాక ఆద్యంతం పాఠాలనూ విన్నారు. సంఘస్తులేగా ఇతర డినామినేషన్లవారూ పాల్గొని ప్రకటన గ్రంథంలోగల అంశాలను విన్నారు. పాల్గొన్న వారందరికీ ఆ యా సమయాల్లో అల్పాహారం, భోజనం ఏర్పాట్లను చేసారు నిర్వాహకులు.

## అపొస్తలుల కార్యములు - ఓ వివరణ!

'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!

4



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న పాస్టర్ ఎ.యం.అబ్రహాము గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **- ఎడిటర్.**

ప్రశ్న : అపొ.కార్యములు 1:9-11 లో వ్రాయబడినట్లు యేసుక్రీస్తు ప్రభువు ఏవిధంగా, ఎచట నుండి పరమునకు ఆరోహణమైయెను? మరియు ఆయన ఎప్పుడు, ఎందుకు, ఏవిధంగా ఆయన తిరిగి రానున్నాడు?

అపొ.కార్యము 1:9 ప్రకారము యేసుక్రీస్తు పరలోకమునకు ఒక మేఘముపైన ఆరోహణమయ్యాడు. అప్పుడు ఇద్దరు మనుష్యులు (అనగా ఇద్దరు దూతలు) యేసు పరలోకమునకు ఏవిధముగా ఒలీవ కొండపై నుండి (అపొ.కా.1:12) పరలోకమునకు ఆరోహణమయ్యెనో ఆ విధంగానే ఆయన తిరిగి వచ్చునని శిష్యులకు చెప్పిరి (అపొ.కా.1:10-11) దూతలు చెప్పినట్లుగానే ఆయన ఒక దినము అనగా 7 సంవత్సరాల చివరలో యేసుక్రీస్తు మేఘారూఢుడై వచ్చునని ప్రకటన 1:7లో చదువగలము మరియు ఇట్లు 7సం॥ల చివరలో యేసుక్రీస్తు పరలోకమునుండి ఆయన దిగి వచ్చునప్పుడు మొదట తన పాదములు ఒలీవకొండపై ఉంచునని జకర్యా 14:4లో చదువగలము.

మరియు యేసుక్రీస్తు 7సం॥ల చివరలో మేఘముపై ఆసీనుడై వచ్చునని ప్రకటన 14:14 నందు చదువగలము ఇట్లు యేసుక్రీస్తు మేఘారూఢుడై వచ్చి భూమిని 1000 సం॥లు పరిపాలించునని దానియేలు 7:13-14లో చదువగలము.

7 సం॥ల కాలమందలి చివరి $3^{1/2}$ సం॥లు (1260 దినములు) హనోకు, ఏలీయాలు యేసుక్రీస్తునకు సాక్షులుగా ఉంటారు. (ప్రకటన 11:3) వీరిద్దరు క్రూరమ్మగుచే అనగా క్రీస్తు విరోధిచే చంపబడతారు (ప్రకటన 11:7) కానీ, $3^{1/2}$ సంవత్సరముల తర్వాత మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమగుతారు (ప్రకటన 11:12)

యేసుక్రీస్తు మధ్య ఆకాశమునకు వచ్చునప్పుడు మనమును మేఘములమీద ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు కొనిపోబడుదుము (థెస్సలోనిక. 4:17) ఇట్లు మనము వాస్తవమైన మేఘములమీద పోబడుదుము అని డెక్ భక్తుడు తన నోట్స్‌లో వ్రాసాడు.

2) యేసు పునఃరుత్థానము పొందిన 40 దినముల తరువాత ఆయన పరలోకమందు తండ్రి కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు (మార్కు 16:19). యేసు ఆరోహణమగుటకు ముందు ఆయన బేతనియకు వెళ్లెను (లూకా 24:50) ఆ తదుపరి బేతనియకు సమీకపమునున్న ఒలీవ కొండపైకి వెళ్లి అచ్చటనుండి పరమునకు ఆరోహణ అయ్యాడని లూకా 24:50-53 చదివినప్పుడు గ్రహించగలము.

3) యేసుక్రీస్తు పరమునకు ఆరోహణమై తండ్రి కుడి పార్శ్వమున ఆసీనుడై యున్నాడని పౌలు భక్తుడు కూడా ఎఫెసీ 1:20-21 నందు మరియు హెబ్రీ 1:3 నందు కూడ వ్రాసియున్నాడు.

4) పేతురు భక్తులు కూడా యేసుక్రీస్తు పరమునకు ఆరోహణమై యున్నాడని 1 పేతురు 3:22 నందు వ్రాసియున్నాడు.

పాఠము : అపొ.కా.1:9-11 వచనంలో వ్రాయబడినట్లు యేసు ఒలీవకొండపై పరమునకు ఆరోహణమయ్యాడు. ఏ విధముగా ఆయన పరమునకు ఆరోహణమయ్యాడో ఆయన 7 సం॥ల శ్రమల కాలము చివరలో అదే ఒలీవకొండమీదికి దిగివస్తాడు. ఆయన యొక్క 1000 సం॥లు పరిపాలనలో మనము ఉండాలంటే మొదట 7 సం॥లకు ముందు మధ్యకాశమునకు ఆయన వచ్చు రాకడలో మనము పారేయమున కొనిపోబడాలి. ఇట్లు పరమునకు కొనిపోబడుటకు మనము ఎల్లప్పుడును ప్రార్థన చేయుచు మెలుకువగా ఉండవలెను (లూకా 21:36).

## ఆందోళన దేని కొరకు?



**డా.పి.బి.మనోహర్**
తెనాలి

మీరు ఆందోళన పడుతున్నారా? చాలా మంచిది. అయితే ఎందుకు ఆందోళన పడుతున్నారు? మీ కారుపై గీత పడిందని ఆందోళన పడుతున్నారా? లేక మీ పొరుగువారు రక్షణ పొందలేదని ఆందోళన పడుతున్నారా? వంట అరగంట ఆలస్యమైనదని ఆందోళన పడుతున్నారా? పాస్టరు గారు ప్రసంగము 5 నిమిషాలు తగ్గించారని ఆందోళన పడుతున్నారా? ఈ రోజు వార్తా పత్రిక చదువలేదని ఆందోళన పడుతున్నారా? లేదా బైబిల్ చదువలేదని ఆందోళన పడుతున్నారా?


మీ పిల్లలు స్కూల్ బస్ ఆలస్యమైందని ఆందోళన పడుతున్నారా? లేదా సండేస్కూలుకు లేటుగా వెళుతున్నారని ఆందోళన పడుతున్నారా? ఇంటి పని పూర్తి కాలేదని ఆందోళన పడుతున్నారా? లేదా కరపత్రికలు పంచుటకు వెళ్లలేదని ఆందోళన పడుతున్నారా? టి.వి.సీరియల్ మిస్ అయ్యానని ఆందోళన పడుతున్నారా? లేదా ప్రార్థనా కూటమునకు వెళ్లలేకపోయానని ఆందోళన పడుతున్నారా?

క్లబ్ మీటింగ్‌కు ఎక్కువ మంది రాలేదని ఆందోళన పడుతున్నారా? ఆదివారము ఆరాధనకు తక్కువమంది వచ్చారని ఆందోళన పడుతున్నారా? మీ అబ్బాయి మీకు ఎదురు తిరుగుతున్నాడని ఎక్కువ ఆందోళన పడుతున్నారా? లేదా మీరు దేవునికి అవిధేయత చూపుతున్నారని ఆందోళన పడుతున్నారా? మీ పనివాడు సరిగ్గా పనిచేయుట లేదని ఆందోళన పడుతున్నారా? లేదా మీరు సువార్త పనికోసము సరిగ్గా పాటుపడుట లేదని ఆందోళన పడుతున్నారా?

పై జాబితాలో ప్రతీ రెండవ దానికోసము ఆందోళన పడుతున్నారా? అయితే చాలా మంచిది. దేవుడు మిమ్మును ఆశీర్వదిస్తాడు.

మారాలి మారాలి మనిషి నీవే మారాలి
మారిన మనస్సు దేవునికిస్తే మార్గం వస్తుంది.
నీకు జీవమునిస్తుంది - నిత్యజీవమొస్తుంది.

1. వాక్యము ద్వారా యేసుని
   నీవు తెలుసుకోవాలి సత్యమును
   నీవెప్పుడు మరువక ఉండాలి
   భాష్యములుగా నీవెప్పుడు ధరించుకోవాలి
2. కడబూర మ్రోగగా నీవు కదలి రావాలి
   మహిమ శరీరము నీవు ధరించుకోవాలి
   ఆ మహిమలో నీవు యేసురాజును
   చేరుకోవాలి
3. ప్రతీ ఆదివారం నీవు గుడికి రావాలి
   జీవమనే వాక్యము నీవు భుజించుండాలి
   జీవితానికి పరమార్థం నీవే పొందుకోవాలి



**రెవ.ఎం.ఎ.నాయుడు**
విజయనగరం

## సువార్తికురాలు రాజమ్మను జ్ఞాపకం చేస్తూ... జీసస్ గ్రేస్ బ్రాంచ్ చర్చ్ ప్రారంభం!

ఆగస్టు 13, ఆనందపురం, విశాఖ జిల్లా : విశాఖలో జీసస్ గ్రేస్ సంఘాన్ని స్థాపించి నడుపుతున్న పాస్టర్ జె.స్టీవెన్ తమ బ్రాంచ్ సంఘాన్ని విశాఖ జిల్లా శివారు ప్రాంతమైన ఆనందపురంలో ప్రారంభించారు. ఆ ప్రాంతాన సంఘ ప్రారంభాన్ని గురించి మాట్లాడుతూ దానికి కాపరైన ఎం.సామ్యూల్ రాజు (సన్యాసిరావు) తాము సువార్తలకై పలు ప్రాంతాలు తిరుగుతున్నప్పుడు ఈ ప్రాంతంలో చర్చి లేకుండుట చూసానన్నారు. అందువల్ల అక్కడ సంఘాన్ని ప్రారంభించామన్నారు సామ్యూల్ రాజు దంపతులు. ఇక్కడున్న వారంతా దేరాల్లోను, పాకల్లోను ఉంటూ జీవనం సాగిస్తున్నవారేనంటూ వారికి అండగా ఉండాలన్న ఆశతోనే సంఘం ప్రారంభించబడిందనీ అన్నారు.

సంఘ ప్రారంభ దినమైన ఆగస్ట్ 13 సామ్యూల్ రాజు (సన్యాసిరావు) తల్లి మరియు సువార్తికురాలైన శ్రీమతి రాజమ్మ మరణించిన దినం. ఆమె బతికున్నప్పుడు తానుంటున్న ఊరు విజయనగరం జిల్లా తాండ్రంగి గ్రామంలో సంవత్సరానికి ఓసారైనా సువార్త సభ జరిపేందుకు కృషి చేసేవారు. అందుకు అవసరమయ్యే సొమ్మును ఆమె సమకూర్చేవారు. చిన్న పాకలోనే ఉన్నా పెద్ద మనసున్నది మా రాజమ్మ అని ఆ గ్రామస్థుల యొద్ద సాక్ష్యం పొందారామె. ఆమె చేసిన సేవ, సువార్తయెడల ఆమె చూపిన ప్రేమ దేవుడు మరచిపోలేదు గనుకనే ఆమె మరణించిన దినమైన ఆగస్ట్ 13న, ఈ సంఘాన్ని ప్రారంభింపజేసుకున్నారేమోనన్న చర్చ ఆమెనెరిగిన వారిలో జరిగింది.

సామ్యూల్ రాజు దంపతులు గతేడాదిగా విశాఖనుంచి ఈ ప్రాంతానికి వస్తూ ఆ ప్రాంతంలోనున్న వారికి వాక్యం బోధిస్తూ తదనంతరం సంఘాన్ని నిర్మించడానికి సంకల్పించారు. ఈ యేడాది స్థానికుల, స్నేహితుల సహాయసహకారాలతో సంఘం ప్రారంభించబడింది. దీన్ని ఎంతలా కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్తారు.. దానికెన్ని ప్రయాసలను ఎదుర్కోవలసి వస్తుంది.. వాటిని ఎలా నెగ్గుకుంటూ ముందుకెళ్తారు.. సంఘంకోసం సామ్యూల్ రాజు దంపతులు ఎంతగా కష్టపడతారోనన్నది వేచి చూడాల్సిందేనన్నది సంఘ విశ్వాసుల్లో జరిగేచర్చ. అందుకోసం మా ప్రార్థనలుంటాయనీ వారంటున్నారు. నాటి కార్యక్రమంలో పాస్టర్ జె.స్టీవెన్ అన్నీ తానే అయి నడిపించారు.



పాస్టర్ జె.స్టీవెన్, సామ్యూల్ రాజు, రాజమ్మ (ఫైల్ ఫోటోస్)

16-31 ఆగస్టు 2017
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# దేవునియెడల నిర్లక్ష్యము



**డా.జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

దేవునియందు భయభక్తులుగలవారు ధన్యులు, వారు ఆశీర్వదింపబడతారని, భూమి మీదనున్న సమస్త జనములకంటె హెచ్చిస్తానని దేవుడు వాగ్దానము చేశాడు. దేవునియందు భయభక్తులు గలవారికి పరిశుద్ధ గ్రంథములో ఎన్నో ప్రసస్తమైన వాగ్దానములున్నాయి.

**"యెహోవాయందు భయభక్తులు కలిగి ఆయన త్రోవలయందు నడుచువారందరు ధన్యులు. నిశ్చయముగా నీవు నీ చేతుల కష్టార్జితము ననుభవించెదవు. నీవు ధన్యుడవు నీకు మేలు కలుగును. నీ లోగిట నీ భార్య ఫలించు ద్రాక్షావల్లివలె నుండును. నీ భోజనపు బల్లచుట్టు నీ పిల్లలు ఒలీవ మొక్కలవలె నుందురు. యెహోవాయందు భయభక్తులుగలవాడు ఈలాగు ఆశీర్వదింపబడును. సీయోనులోనుండి యెహోవా నిన్ను ఆశీర్వదించును. నీ జీవితకాలమంతయు యెరూషలేమునకు క్షేమము కలుగుట చూచెదవు. నీ పిల్లల పిల్లలను నీవు చూచెదవు. ఇశ్రాయేలుమీద సమాధానముండునుగాక."**

– కీర్తన 128:1–6

భయభక్తులు అనేది ద్వంద్వ పదము. కొందరికి భయముంటే భక్తి ఉండదు. కొందరికి భక్తి ఉంటే భయముండదు. పరిశుద్ధ గ్రంథములో దేవునియందు భయభక్తులు కలిగియుండాలి; మనుష్యుల దయయందును దేవుని దయయందును వర్ధిల్లాలనియుంది. దేవుని భయము అంటే ఏదో అక్షరార్ధమైన భయమని కాదుగాని దేవునిపట్ల గౌరవభావముతో, వినయ విధేయతలు కలిగి ఆయన ఆజ్ఞలు కట్టడలననుసరించి నడుచుకుంటూ ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకోవాలి. భక్తిహీనులయితే దేవుని శిక్షకు శాపమునకు తీర్పునకు గురవుతారని భయపడతారు. దైవభయము కలిగిన వారు మందిరమునకు వెళతారు, దేవుని మాటలకు చెవి యొగ్గుతారు. దశమభాగము కృతజ్ఞతార్పణలు అర్పిస్తారు. పేదలను కనికరిస్తారు. దేవునికి విరోధముగా పాపము చేయరు. దేవునికి ఆయాసకరమైన మార్గములో నడుచుకొనరు.

దేవుని భయము లేనివారు దైవకార్యములు నిర్లక్ష్యము చేస్తారు. దేవుని ఆజ్ఞలను తిరస్కరిస్తారు. అవిధేయులై దేవుని మాట పెడచెవిన పెడతారు. అట్టి వారికి నాశనము హఠాత్తుగా సంభవిస్తుంది. దేవుని కోపాగ్ని రగులుకుంటే ఆయన ఉగ్రత ముందు ఎవరు నిలువగలరు? మనము దినపత్రికలు, టి.వి.లలో ఎన్నో అక్రమములు, నేరములు, ఘోరముల గూర్చి చూస్తుంటాము. అక్రమముతో నిండిన లోకములో దేవుని భయం బొత్తిగా నశించిపోతుంది. అక్రమస్థులు ఏ పాపము చేయడానికైనా తెగిస్తున్నారు. వ్యభిచారము, లంచగొండితనములు, హత్యలు, దోపిడీలు, మోసములు ఇంకా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉంటాయి.

**"భక్తిహీనుల హృదయములో అతిక్రమము దేవోక్తివలె పలుకుచున్నది. వాని దృష్టియెదుట దేవుని భయము బొత్తిగా లేదు."** – కీర్తన 36:1

దేవునియందు భయభక్తులు గలవారిలో దేవుని బీజము ఉంటుంది గనుక వారు దుష్టుడు ముట్టకుండ తమ్మును తాము కాపాడుకుంటూ ఏ పాపము చేయకుండ పవిత్రముగా జీవిస్తారు. నీతి న్యాయము అనుసరించి నడుచుకుంటారు.

**"యెహోవాయందు భయభక్తులు గలవారి చుట్టు ఆయన దూత కావలియుండి వారిని రక్షించును. యెహోవా భక్తులారా, ఆయనయందు భయభక్తులుఉంచుడి. ఆయనయందు భయభక్తులు ఉంచువానికిఏమియు కొదువలేదు. సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును. యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయైయుండదు."**

– కీర్తన34:7,9,10

దేవునియందు భయభక్తులు గలవారి చుట్టు దేవుని దూతలు కావలియుండి కాపాడి రక్షిస్తాయి. ఏ అపాయము, కీడు, తెగులు నిన్నంటకుండ నీచుట్టూ కంచెలాగా ఉండి నిన్ను కాపాడుతాయి. నీ పాదములకు రాయి తగులకుండ తమ చేతులపై ఎత్తిపట్టుకుంటాయి. దేవునియందు భయభక్తులు గలవారికిపరిచర్య చేయడానికే దేవుని దూతలు నియమింపబడ్డాయి. దేవునియందు భయభక్తులు గలవారికి ఏ కొదువ ఉండదు. సమాధిలో నుండి నీ ప్రాణము విమోచించి కరుణాకటాక్షములు నీకు కిరీటముగా ఉంచుతాడు. పక్షిరాజు యౌవనమువలె నీ యౌవనము క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయము తృప్తిపరుస్తాడు. ఆయనకు భయపడువారిమీద ఆయన కనికరము తరతరములకుంటుంది.

**"ఆయనకు భయపడువారిమీద ఆయన కనికరము తరతరములకుండును".** – లూకా 1:50

**"యెహోవా భయము వారికి ఐశ్వర్యము."**

– యెషయా 33:6

యెహోవాయందు భయభక్తులు గలవారికి గొప్ప లాభము కలుగుతుంది. దేవుని భయమే వారికి ఐశ్వర్యమైపోతుంది. ఎందుకంటే యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిస్తుంది గాని నరుని కష్టము చేత అది ఎక్కువ కాదు.

**"యెహోవాయందైన భయము పవిత్రమైనది, అది నిత్యము నిలుచును."** – కీర్తన 19:9

దేవుని భయము పరిశుద్ధమైనది. నీవు దేవుని భయము కలిగి ఆయన మాటలు గైకొనుట వలన గొప్ప లాభము పొందుతావు. దేవుని భయము లేనివారు పరుల సొమ్ము నాశిస్తారు. ఇతరులను అన్యాయము చేస్తారు. వారికి ద్రోహము తలపెట్టి కీడుచేస్తారు. ఇవన్ని దేవుడు అసహ్యించుకొనే కార్యములు. దేవునికి విరోధముగా చేసే ప్రతి పాపమునకు శిక్ష తప్పదు. పాపము వలన వచ్చే చేదు ఫలమును అనుభవించక తప్పదు. కాబట్టి నిత్యము దేవుని భయము కలిగి ప్రవర్తించాలి. కీర్తనకారుడైన దావీదు **"పిల్లలారా, మీరు వచ్చి నా మాట వినుడి. యెహోవాయందలి భయభక్తులు మీకు నేర్పెదను."** – కీర్తన 34:11 అని అంటున్నాడు.

దేవునియందు భయభక్తులు కలిగియుండటము నేర్చుకోవాలి. మన పిల్లలకు చిన్నప్పటి నుండి దేవుని భయము అలవాటు చేయాలి. ఆయన వాక్యము వారికి నేర్పించాలి. వారు కూర్చున్నప్పుడు, లేచినప్పుడు, నడుస్తున్నప్పుడు దేవుని వాక్యము వారికి నేర్పించాలి. ఆయన చేసిన ఆశ్చర్యకార్యములు వారికి వివరించాలి. విశ్వాసుల నోరు జీవపు ఊటగా ఉండాలి. దేవుని యందు భయభక్తులు కలిగినవారు తమ నోరును స్వాధీనములో ఉంచుకుంటారు. నోటితో ఇతరులకు కీడు కల్పించకూడదు.

**"ఊజు దేశమునందు యోబు అను ఒక మనుష్యుడుండెను. అతడు యథార్థవర్తనుడు, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు".** – యోబు 1:1

దేవుడు యోబును గూర్చి సాక్ష్యమిస్తున్నాడు. యోబు యథార్థవంతుడు న్యాయవంతుడు, దేవునియందు భయభక్తులు కలిగినవాడు, చెడుతనమును విసర్జించినవాడని దేవుడే అంటున్నాడు. ఈ రోజు నిన్ను, నన్ను గూర్చి దేవుడేవిధమైన సాక్ష్యమిస్తున్నాడో మనలను మనము స్వపరీక్ష చేసుకోవాలి. దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనమును విడిచిపెట్టాలి.

**"భయభక్తులు కలిగి యెహోవాను సేవించుడి గడగడ వణకుచు సంతోషించుడి."** – కీర్తన 2:11

**"కాగా నా ప్రియులారా, మీరెల్లప్పుడును విధేయులైయున్న ప్రకారము, నాయెదుట ఉన్నప్పుడు మాత్రమేగాక మరి యెక్కువగా నేను మీతో లేని ఈ కాలమందును, భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొనసాగించుకొనుడి."** – ఫిలిప్పీ 2:12

దేవుడనుగ్రహించిన రక్షణను భయముతోను వణకుతోను కొనసాగించాలని పౌలు భక్తుడంటున్నాడు. నేను రక్షింపబడ్డాను, ఇది కృపాయుగమని దేవుని భయము లేకుండ చేసిన పాపమే మరల మరల చేస్తూ దేవుడు క్షమిస్తాడని అనుకోవద్దు. నీవు చేసిన పాపమును దేవుడు క్షమిస్తాడు గాని పాపము యొక్క ఫలమును నీవు అనుభవించవలసిందే. దేవునియందు భయభక్తులు గలవారు పాపము చేయరు. యోసేపు సౌందర్యవంతుడు, యౌవనస్తుడు, రూపవంతుడు. తన యజమానుడైన పోతీఫరు భార్య యోసేపును మోహించి అతనిని పాపము చేయడానికి బలవంతపెడుతుంది కాని యోసేపు దైవభయం కలిగినవాడు గనుక – **"నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని తన యజమానుని భార్యతో అనెను."** – ఆదికాం. 39:9

యోసేపు దేవునియందు భయభక్తులు కలిగి పాపము చేయకుండ అక్కడ నుండి పారిపోయాడు. పాపము నిన్ను ప్రేరేపిస్తున్నప్పుడు నీవు పాపములో, శోధనలో పడకుండ అక్కడ నుండి పారిపోవాలి.

దేవుని భయము లేనివారు అడ్డు అదుపు ఏమి చేయడానికైనా తెగిస్తారు. అందుకనే అబ్రాహాము – అబిమెలెకుతో గెరారు దేశమందు దైవభయము బొత్తిగా లేనందును నా భార్యయైన శారాను నా చెల్లెలని అబద్ధము చెప్పాను. ఎందుకంటే నా భార్యను నన్ను కాపాడుకోవడానికే ఈ విధముగా చెప్పానని అంటాడు.

**"అబ్రాహాము – ఈ స్థలమందు దేవుని భయము ఏమాత్రమును లేదు గనుక నా భార్యనిమిత్తము నన్ను చంపుదురనుకొని చేసితిని."** – ఆదికాం. 20:11

దేవుని భయము లేకుండ పాపము చేసేవారు దేవుని ఆగ్రహమునకు గురి అవుతారు. కాబట్టి నిత్యము దైవభయము కలిగి జీవించాలి.

**"నీ ఆగ్రహబలము ఎంతో ఎవరికి తెలియును? నీకు చెందవలసిన భయముకొలది పుట్టు నీ క్రోధము ఎంతో ఎవరికి తెలియును?"** – కీర్తన 90:11

**"యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జీవ సాధనము అది కలిగినవాడు తృప్తుడై అపాయము లేకుండా బ్రదుకును."** – సామెతలు 19:23

**"యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట వినయమునకు ప్రతిఫలము, ఐశ్వర్యమును, ఘనతయు జీవమును దానివలన కలుగును."** – సామెతలు 22:4

**"యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట బహు ధైర్యము పుట్టించును. అట్టివారి పిల్లలకు ఆశ్రయస్థానము కలదు. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జీవపు ఊట అది మరణపాశములలోనుండి విడిపించును."**

– సామెత 14:26,27

**"యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము."**

– సామెత 9:10

**"యెహోవాయందు భయభక్తులు గలిగియుండుట చెడుతనము నసహ్యించుకొనుటయే."** – సామెత 8:13

**"నీయందు భయభక్తులుగలవారి నిమిత్తము నీవు దాచియుంచిన మేలు యెంతో గొప్పది."**– కీర్తన 31:19

దేవుని ప్రేమించేవారికి, ఆయనయందు భయభక్తులు గలవారికి ఆయన ఏమి సిద్ధపరచాడో అవి ఏ కంటికి కనబడలేదు. ఏ చెవికి వినబడలేదు. ఏ మనుష్య హృదయమునకు గోచరము కాలేదని అపొ.పౌలు వ్రాస్తున్నాడు. దేవునియందు భయభక్తులు కలిగియుండేవారిని దేవుడు అన్ని రీతులుగా ఆశీర్వదిస్తాడు. చేపట్టిన ప్రతిపనిలో సఫలత, విజయమునిస్తాడు. కాబట్టి నిత్యము దేవునియందు భయభక్తులు కలిగి నడుచుకోవాలి.

**"సత్యము నిమిత్తము ఎత్తి పట్టుటకై నీయందు భయభక్తులుగలవారికి నీవొక ధ్వజము నిచ్చియున్నావు."**

– కీర్తన 60:4

**"తనయందు భయభక్తులుగలవారి కోరిక ఆయన నెరవేర్చును వారి మొఱ్ఱ ఆలకించి వారిని రక్షించును."**

– కీర్తన 145:19

**"యెహోవాయందు భయభక్తులుగలవాడు ఆయన ఆజ్ఞలనుబట్టి అధికముగా ఆనందించువాడు ధన్యుడు. వాని సంతతివారు భూమిమీద బలవంతులగుదురు."**

– కీర్తన 112:1,2

దేవునియందు భయభక్తులు కలిగియుంటే ఆయన చిత్తానుసారమైన ప్రతి కోరికను ఆయన నెరవేరుస్తాడు. నీ కోరికను సిద్ధింపచేసి నీ ఆలోచన యావత్తు సఫలపరుస్తాడు. దేవునియందు భయము కలిగి యథార్థముగా ప్రవర్తిస్తూ ఆయన ఉపదేశము గైకొనాలి. దేవునితో సహవాసము కలిగి యుండాలి. దేవునియందు భయభక్తులు గలవారిని దేవుడు దీవిస్తాడు. దైవభయము లేకుండ ప్రవర్తించువారు శిక్షకు పాత్రులౌతారు.

**"యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట వారికిష్టము లేకపోయెను. నా ఆలోచన విననొల్లకపోయిరి. నా గద్దింపును వారు కేవలము తృణీకరించిరి. కాబట్టి వారు తమ ప్రవర్తనకు తగిన ఫలము ననుభవించెదరు. తమకు వెక్కసమగువరకు తమ ఆలోచనలను అనుసరించెదరు. జ్ఞానములేనివారు దేవుని విసర్జించి నాశనమగుదురు."**

–సామెత 1:29–32

జ్ఞానియైన సొలొమోను సమస్త వైభవమును అనుభవించాడు. సిరిసంపదలు, అధికారము, పేరు ప్రఖ్యాతులు కలిగి జీవించాడు. అయినను ఇదంతా వ్యర్థమని ప్రసంగి గ్రంథములో వ్రాస్తూ చివరకు దేవునియందు భయభక్తులు కలిగి నడుచుకోవడమే మానవకోటికి విధి అంటాడు. సూర్యుని క్రింద సమస్తము వ్యర్థమంటాడు.

**"ఇదంతయూ వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి."** – ప్రసంగి 12:13

**"గూఢమైన ప్రతి యంశము గూర్చి దేవుడు విమర్శచేయునప్పుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదేగాని చెడ్డదేగాని, తీర్పులోనికి తెచ్చును."**

– ప్రసంగి 12:14

మన క్రియలే మనలను తీర్పుతీరుస్తాయి. గనుక దైవభయము కలిగి పాపమునకు దూరముగా జీవించాలి. మన పిల్లల కొరకు ప్రార్థనలో ఆస్తులు, అంతస్తులు అడుగుతాము గాని మన పిల్లలు దైవభయము కలిగి యుండాలని ప్రార్థించాలి. దైవభయముంటే వారికి అన్నీ ఉన్నట్లే. దేవుని భయము గలవారు ఏ కొదువలేకుండ సర్వసమృద్ధి కలిగి ఉంటారు. ఆయన సన్నిధిలో ఘనతా ప్రభావములు, బల సౌందర్యములు, తెలివి, జ్ఞానము, ఐశ్వర్యము సమస్తము ఉన్నాయి. ఆయన సన్నిధిలో నీకు దొరకనిదంటూ ఏదీ లేదు. కాబట్టి దేవునియందు భయభక్తులు కలిగి దేవునికి ప్రియులైన పిల్లలవలె జీవించాలి. అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకు అనుగ్రహించునుగాక.

**ప్రార్థన :** దేవుని భయము పవిత్రమైనదని, నీయందు భయభక్తులు గల వారిని నీవు ఆశీర్వదించి, రక్షించి, కాపాడుతావని నేర్చుకున్నాము. కాబట్టి మాకు దైవభయము దయచేయండి. నీవు మాకనుగ్రహించిన రక్షణను భయముతోను, వణుకుతోను కొనసాగించ డానికి సహాయం చేయండి. పాపము చేసి కీడుకు, తీర్పుకు, దేవుని ఉగ్రతకు గురికాకుండ దైవభయముతో పరిశుద్ధముగా జీవిస్తు దేవుని కృపకు పాత్రులుగా ఉండటానికి సహాయం చేయుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ ఆమెన్!



ధైర్యముగా వాస్తవ సంగతులను తెలుపుతున్న 'క్రైస్తవనాడు'కు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రార్థిస్తూ దీవిస్తున్నాం. అనేక యథార్థ విషయములను తెలియజేస్తూ క్రైస్తవ సంఘాలను బలపరుస్తున్న విధానాన్నిబట్టి ఆశీర్వాదాలందిస్తూ ప్రార్థిస్తున్నాము.. మరింత విస్తరించబడాలని దీవిస్తున్నాము.

**బిషప్ ఎం.మోహనరావు**

'క్రైస్ట్స్ కేర్ ఎన్ క్యూర్' మినిస్ట్రీస్, విశాఖపట్నం.

"పరిశుద్ధ బైబిలు గ్రంథం" విశేషాలను విశ్వాసాలకు అనుగుణంగా విశ్లేషిస్తూ.... కాసులకు కక్కుర్తిపడకుండా – నిజ క్రైస్తవ సిద్ధాంతాలను నిర్భీతిగా ప్రచురిస్తూ.... క్రీస్తు సువార్తను ప్రతివారికి ప్రేమగా అందిస్తూ.... అన్యుల అభిప్రాయాలను సైతం గౌరవిస్తూ.... ఏకాదశవర్షాలు ప్రభువు కృపతో పూర్తి చేసుకొని, ద్వాదశ వర్షంలోకి ప్రవేశిస్తున్న 'క్రైస్తవనాడు'కు శుభాభినందనలు. ఎడిటర్ కనకరాజు గారి మరియు వారి సిబ్బంది కృషి ప్రశంసనీయం.

'క్రైస్తవనాడు' పాఠకులు, వైదిక పురోహితులు

**పాతూరి రాధాకృష్ణారావు**, మండపేట.



# SMB CHURCH M.G.Road, Vizianagarm





పాస్టర్ & ప్రెసిడెంట్
**రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్**



సెక్రటరీ : 'సంఘమిత్ర'
**డా.ఆర్.ఎస్.జాన్**



ట్రెజరర్
**రెవ.ఎం.ఎ.నాయుడు**

**12వ, సంవత్సరంలోకి ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు**

**శుభాకాంక్షలు**



పుష్కర సంవత్సరంలోనికి ప్రవేశించిన 'క్రైస్తవనాడు'కు పుష్కలంగా ప్రభువు ఆశీస్సులు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ..

**పాస్టర్ ప్రసన్న కుమార్**

**శ్రీమతి నిరంజని, అమూల్య & సాత్విక్**

బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం.



వాస్తవాలు రాయడంలో 'క్రైస్తవనాడు'కి మించింది లేదు. యథార్థాలు రాయడంలో ప్రతిస్పందించే పత్రికగా పేరుగావించిందని నే నమ్ముతున్నాను. ఇట్టి క్రైస్తవ పత్రిక 12వ, సంవత్సరంలో ప్రవేశించిన శుభసమయంలో దేవుని దయతో క్రైస్తవ సంఘాల ఆదరణతో వెలుగొందుతూ ఇంకా వర్ధిల్లాలని, మీరు చేస్తున్న ప్రతి కార్యక్రమానికి మా వంతు సహకారముంటుందని తెలియజేస్తూ.. పత్రిక విస్తరణ కోసం ప్రార్థిస్తున్నాము

**రెవ.విల్సన్‌బాబు** గ్రేటర్ విశాఖ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు, హోలీక్రాస్ చర్చ్ పాస్టర్, విశాఖపట్నం.



'క్రైస్తవనాడు' పత్రిక **11** వసంతాలు పూర్తి చేసుకొని **12**వ, వసంతములో కృతజ్ఞతతో ఆయన గుమ్మములలో ప్రవేశించిన ఈ తరుణంలో... నాదొక మాట – ప్రతి పత్రిక అందుకొని చదువుచున్న నాకు తప్పుడు బోధ వరదవలే వస్తున్న ఈ తరుణంలో క్రైస్తవ నాయకులు మరియు క్రైస్తవ సంఘం (లూకా 12:35-37) మేలుకొని ఆయన రాకడ మరియు సిద్ధపాటుకు ఈ పత్రిక దోహదపడుచున్నదని నమ్ముతున్నా. ఈ 12వ వసంతములో అడుగిడిన 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ వై.కనకరాజుగారికి మరియు వారి కుటుంబమునకు శుభములు తెలియజేయుచున్నాను. **రెవ.డా.డి.ఎస్.ఎన్.రాజు & ఫ్యామిలి,** గాజువాక, విశాఖ.






Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.